

# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper



ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | మంగళవారం 07- జనవరి- 2025








POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

RAMBABU
MEDIA HOUSE
Complete Cinema Package

BEST PRICE



rambabumediahouse@gmail.com
Ph: 8019014080
Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73
DIGITAL SCREENING ASSISTANCE
SANDHYA MOTION PICTURES
URVASI

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM



www.cinemaabazar.com

# సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com

మంగళవారం 07- జనవరి- 2025

## తేజస్వి మడివాడ ఫ్యాషన్



## అందరూ చాలా ఎంజాయ్ చేస్తారు -ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో విక్టరీ వెంకటేష్



'సంక్రాంతికి వస్తున్నాం' విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఓ కిడ్నాప్ కేసు చుట్టూ తిరిగే కథలో వెంకటేష్ మాసివిటీ, ఫ్యామిలీ ఎమోషన్స్, కామెడీ హైలైట్ అవుతాయి. ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి కీలక పాత్రల్లో మెప్పిస్తారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న గ్రాండ్ రిలీజ్ అవుతుంది.

## పార్వతీ మాతగా కాజల్



డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి తాజాగా పార్వతీ మాతగా నటించిన కాజల్ అగర్వాల్ లుక్‌ను విడుదల చేశారు. ఈ లుక్ ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. అంతకుముందు మోహన్ బాబు, మోహన్ లాల్, మధుబాల, శరత్ కుమార్ లాం టి కీలక పాత్రల లుక్స్‌ను కూడా విడుదల చేసి క్యూరియాసిటీ పెంచారు. విష్ణు మం చు ప్రధాన పాత్రలో, మోహన్ బాబు నిర్మాణంలో రూపొందుతున్న ఈ విజువల్ వండర్‌ను ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నారు. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రం ఏప్రిల్ 25, 2025న ప్రేక్షకులను అలరించనుంది.

## ప్రముఖ నిర్మాత, సినీ పాత్రికేయుడు బి ఏ రాజు 65వ జయంతి



తెలుగు చిత్రపరిశ్రమలో 40 ఏళ్లుగా కీలకంగా వ్యవహరించిన బి.ఏ. రాజు గారు పిఆర్‌ఓ, జర్నలిస్టు, నిర్మాతగా అనతర సంబంధం ఉన్న వ్యక్తి. సూపర్ స్టార్ కృష్ణ పిఆర్‌ఓగా తన కెరీర్ ప్రారంభించి, 1994లో తన సతీమణి బి.జయతో కలసి సూపర్ హిట్ వార పత్రికను స్థాపించారు. 27 ఏళ్లపాటు ఏ ఒక్క సంచిక మిస్సవకుండా పత్రికను విజయవంతంగా నడిపారు. సుమారు 1500కి పైగా చిత్రాలకు పబ్లిసిటీ ఇంఛార్జిగా సేవలు అందించిన రాజు గారు అందరికీ మార్గదర్శకుడిగా నిలిచారు. నిర్మాతగా ప్రేమలో పావని కళ్యాణ్, లవ్లీ, వైశాఖం వంటి విజయవంతమైన చిత్రాలను అందించారు. టాలీవుడ్ ఎన్సైక్లోపీడియాగా పేరు పొందిన రాజు గారు, సినీ పాత్రికేయులకు హార్దిక మద్దతు అందించేవారు. 65వ జయంతి సందర్భంగా ఆయన సేవలకు నివాళులర్పిస్తున్నాం.

## 'గేమ్ చేంజర్', 'సంక్రాంతికి వస్తున్నాం' నాకు కమ్ బ్యాక్ ఫిల్మ్స్: నిర్మాత దిల్ రాజు



గేమ్ చేంజర్, సంక్రాంతి కి వస్తున్నాం సినిమాలతో నిర్మాత దిల్ రాజు సంక్రాంతి బరిలోకి దిగుతున్నారు. జనవరి 10న గేమ్ చేంజర్, జనవరి 14న సంక్రాంతి కి వస్తున్నాం విడుదల కానున్నాయి. దిల్ రాజు మాట్లాడుతూ గేమ్ చేంజర్ ప్రీ-రిలీజ్ ఈవెంట్ విజయవంతమైనదని, ముఖ్యంగా పవన్ కల్యాణ్ గారి సపోర్ట్‌తో ఈవెంట్ గ్రాండ్‌గా జరిగిందని తెలిపారు. ఏపీ ప్రభు త్వ అనుమతులతో బెనిఫిట్ షోస్, టికెట్ రేట్స్ పెంపు జరగడం సంక్రాంతి సినిమాలకు కలిసొచ్చిందని అన్నారు. శంకర్ దర్శకత్వంలో రూపొందిన గేమ్ చేంజర్ కమర్షియల్ అంశాలతో పాటు మంచి మెసేజ్‌ను అందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సంక్రాంతికి వస్తున్నాం గురించి మాట్లాడుతూ అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో ఈ సినిమా సూపర్ హిట్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇరు చిత్రాలు ప్రేక్షకుల వద్ద పెద్ద విజయాలను సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.